సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ
- సీఎం వ్యాఖ్యలకు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల నిరసన
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

సూర్యాపేటటౌన్, ఆగస్టు 1 : రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపర్చిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలను కించపర్చేలా సీఎం మాట్లాడడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ప్రతిష్ఠను దిగజార్చేలా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహిళా ఎమ్మెల్యేలను అవమాన పర్చడంతో సిగ్గుచేటని, తెలంగాణ మహిళా లోకంపై వారికి ఉన్న వివక్ష ఈ ఘటనతో బయటపడిందన్నారు. మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా.. మహిళలపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీనే బలిదేవత అన్న చరిత్ర రేవంత్‌రెడ్డిదని పేర్కొన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల కవితాలవకుశ, నిమ్మల శ్రవంతీశ్రీనివాస్, కోఆప్షన్ సభ్యురాలు బత్తుల ఝాన్సీరమేశ్, బీఆర్ఎస్ నాయకురాళ్లు మాణిక్యమ్మ, అంజమ్మ, సల్మా, కరుణశ్రీ, మల్లేశ్వరి, పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

తిరుమలగిరి : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

దిష్టిబొమ్మల దహనం

కోదాడ రూరల్ : అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఖమ్మం క్రాస్‌రోడ్డు వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేశ్, గంటా శ్రీనివాసరావు, అన్నెం వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రావు, కాకుమాను కోటిరెడ్డి, యర్రమాల శ్రీను, పిట్టల భాగ్యమ్మ, గోపి, బాలెబోయిన పాపారావు, చలిగంటి వెంకట్రావ్, నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని కొమ్మాలలో బీఆర్ఎస్వీ నాయకుడు గంగాదరి వెంకట్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాచకొండ యాదగిరి, బానోతు నాగులు, వల్లెపు రమేశ్, దూదిగామ సంపత్, భయ్య కృష్ణ, సూరారపు అంజి, వంశీ, గాడిపల్లి యుగంధర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

తిరుమలగిరి : మహిళా ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(తుంగతుర్తి): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, గుండగాని దుర్గయ్య, మట్టిపల్లి వెంకట్, పోలెపాక సోమయ్య, గోపగాని శ్రీనివాస్, మల్లెపాక వెంకన్న, తడకమల్ల రవి, ఉప్పుల నాగమల్లు, రెగటి రాములు, మనోజ్, పరుశరామ్, నాగు నాయక్, మలేశ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : కొమ్మాలలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలు ఉపసంహరించాలి

నేరేడుచర్ల, (గరిడేపల్లి) : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఆడబిడ్డలకు గౌరవం ఇవ్వడం తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. ఆ సోయి కూడా లేకుండా సీఎం మాట్లాడడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో నాయకులు రాం సైదులు, బాణావత్ రామారావునాయక్, రమావత్ అశోక్, ఇంతియాజ్, నాగేశ్వరరావు, రాంమహేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నడిగూడెం : సంపద వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మునగాల, ఆగస్టు 1: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మండలంలోని కృష్ణానగర్‌లో నర్సరీని పరిశీలించారు. గ్రామంలో మొక్కనాటారు. ఆయన వెంట తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ దీన్‌దయాల్ ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం తనిఖీ చేశారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ గట్టుపై ఏర్పాటు చేసిన సంపద వనాలను పరిశీలించారు. వీటి నిర్వహణను సక్రమంగా చేపట్టని ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ సురేశ్, ఈసీ శ్రీనివాసరావుకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆలస్యంగా వచ్చిన డాక్టర్ విద్యాసాగర్‌ను మందలించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను, కస్తూర్బా పాఠశాలను, స్థానిక ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. రైతు వేదికను సందర్శించి రైతులతో మాట్లాడారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేట : పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ని గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ నెల 1 నుంచి 7 వరకు తల్లిపాల ప్రాధాన్యతపై గర్భిణులు, బాలింతలకు వివరించాలన్నారు. జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర మలేరియా నియంత్రణ అధికారి అమర్

లక్కవరంలో నీటి డ్రమ్మును పరిశీలిస్తున్న రాష్ట్ర మలేరియా అధికారి అమర్

హుజూర్‌నగర్‌రూరల్ , ఆగస్టు 1 : వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మలేరియా అడిషనల్ డైరెక్టర్ అమర్ సూచించారు. గురువారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, లక్కవరం గ్రామాన్ని డీఎంహెచ్ఓ కోటాచలంతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో డెంగీ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్, ప్రోగాం ఆఫీసర్ నాజియా, మెడికల్ ఆఫీసర్ పుష్పలత, సబ్ యూనిట్ అధికారులు శ్రీనివాస్‌రాజు, రామకృష్ణ, పద్మ, నూర్జహాన్ బేగం, ఇందిరాల రామకృష్ణ ఉన్నారు.

మత్తు పదార్థాలను నిషేధించాలి : పీఓడబ్ల్యూ

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు, నాయకులు

నేరేడుచర్ల, ఆగస్టు 1 : రాష్ట్రంలో మద్యం, మత్తు పదార్థాలను పూర్తిగా నిషేధించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, ప్రగతిశీల మహిళా సంఘం, పీడీఎస్‌యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం, డ్రగ్స్, మత్తు పదార్థాలు అరికడతామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సయ్యద్ హుస్సేన్, లక్ష్మి, పావని, సత్యమ్మ, శ్యామల, మరియమ్మ, రజాక్, గోపి, రంగయ్య, వినయ్, విజయలక్ష్మి , ఫాతిమ, అరుణాబాయ్ పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్స్ ..15 మందికి గాయాలు

నేరేడుచర్ల, (గరిడేపల్లి) ఆగస్టు 1 : ప్రైవేటు బస్సును లారీ ఎదురుగా ఢీకొనడంతో 15 మందికి తీవ్ర గాయాలైన ఘటన గరిడేపల్లి మండలం కీతవారిగూడెం పెట్రోల్ బంక్ వద్ద గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరానికి చెందిన 25 మంది సాయిబాబా భక్తులు ఈ నెల 24న ప్రైవేటు ట్రావెల్స్‌లో షిరిడీకి వెళ్లారు. షిరిడీ సాయి ఆలయంతో పాటు మార్గమధ్యంలో ఉన్న పలు ఆలయాలను దర్శించుకుంటూ తమ స్వగ్రామానికి బయల్దేరారు. నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ శివారులో 125 అడుగుల సాయిబాబా స్తూపాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం విజయనగరం బయల్దేరారు. కీతవారిగూడెం శివారులోని పెట్రోల్ బంక్ వద్ద బస్సు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. దాంతో బస్సు డ్రైవర్, సహాయకుడితో పాటు 13 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్‌తో రిలీవర్ క్యాబిన్‌లో ఇరుక్కోవడంతో పోలీసులు అతి కష్టం మీద వారిని బయటికి తీశారు. గాయపడిన వారిని హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లతో పాటు మరో ప్రయాణికుడిని సూర్యాపేట జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, గరిడేపల్లి ఎస్ఐ సైదులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

- ట్రాన్స్‌కో డీఈ వెంకట కృష్ణయ్య

నేరేడుచర్ల, ఆగస్టు 1 : పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ట్రాన్స్‌కో డీఈ వెంకట కృష్ణయ్య అన్నారు. గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో వినియోగదారులు, వ్యాపార సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వినియోగదారులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. పట్టణంలో లోఓల్టేజీ సమస్య అధికంగా ఉందని పలువురు వినియోగదారులు ఆయన దృష్టికి తేగా సమస్యను పరిష్కరించాలని ఏఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొన్నా సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వినియోగదారులు ఫిర్యాదు చేశారు. సమావేశంలో ఏడీ సక్రునాయక్, ట్రాన్స్‌కో ఏఈలు పందిరి శ్రీనివాస్, నరసింహనాయక్, నగేశ్, కిరాణం అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి వినయ్‌కుమార్, అలక సైదిరెడ్డి, మాశెట్టి మోహన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

CHANGE OF NAME
I MALI SRINIVASA REDDY S/O. PRATHAPA REDDY (OLD NAME) R/O H.NO. 6-2-481, PLOT NO.39, SLN SWAMY COLONY, HYDERABAD ROAD NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. I HAVE CHANGED MY NAME AS **MALI SRINIVAS REDDY** S/o. MALI PRATHAPA REDDY (NEW NAME)

CHANGE OF NAME
I MALI SUSMITHA (OLD NAME) R/o. H.NO. 6-2-481, PLOT NO.39, SLN SWAMY COLONY, HYDERABAD ROAD NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. I HAVE CHANGED MY NAME AS **LOKASANI SUSMITHA** (NEW NAME)

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరెత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-AII

మహిళా ప్రజాప్రతినిధిని అవమానించడం సిగ్గుచేటు

- సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుల ఫైర్

హుజూర్‌నగర్‌లో : మాట్లాడుతున్న నాయకురాలు రత్నకుమారి

హుజూర్‌నగర్, ఆగస్టు 1 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించేలా మాట్లాడడం సిగ్గు చేటని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు రత్నం కుమారి అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అవమానాలను అరికట్టాల్సిన ముఖ్యమంత్రే అసెంబ్లీ లాంటి పవిత్ర ప్రాంతంలో మహిళను అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. సమావేశంలో దుండిగాల హుస్సేనమ్మ , పొనుగుపాటి ఉష, నూకపొంగు లక్ష్మి, భవాని, నాగమణి పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం సిగ్గుచేటు

మద్దిరాల/నూతనకల్: ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను టార్గెట్ చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఎస్ఏ రజాక్, మున్న మల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలకు పాల్పడడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం సీఎం దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. సమావేశంలో మాజీ వైస్ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, నాయకులు పాతూరి లింగారెడ్డి, వడ్డాణం మధుసూదన్, తిర్మల్‌రావు, సూరారపు రాజు, సుంచు అవిలయ్య, శిరంశెట్టి వెంకన్న, భూసాని ఉమామహేశ్వర్, దామెర్ల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, మారెల్లి యాకయ్య, ఫరీద్, నూతనకల్ మండల కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, నాయకులు మొగుళ్ల వెంకన్న, మహేశ్వరం మల్లిఖార్జున్, మూరగుండ్ల సైదులు, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విజయ్‌కుమార్, బత్తుల విద్యాసాగర్, మల్లయ్య, సురేందర్, రామిరెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.

మద్దిరాల : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రజాక్

నూతన్‌కల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లయ్య

కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషి చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు

బొడ్రాయిబజార్, ఆగస్టు 1 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, దున్నే వాడికే భూమి కావాలని సాగిన పోరులో అగ్రభాగాన నిలిచిన కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్‌లో కృష్ణమూర్తి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగు జానయ్య, పోసనబోయిన హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం : డాక్టర్ నాగిని

నేరేడుచర్ల, ఆగస్టు 1 : తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పున్నం నాగిని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలని సూచించారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి, ఎంపీహెచ్ఎస్‌లు ధనమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళాకారులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలి : పీఎన్ఎం


మాట్లాడుతున్న పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

హుజూర్‌నగర్, ఆగస్టు 1: రాష్ట్రంలోని కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, పింఛన్, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పీఎన్ఎం జిల్లాస్థాయి నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మన దేశంలో జరిగిన అన్ని పోరాటాల్లో ప్రజా నాట్య మండలి కీలక పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో పీఎన్ఎం, సీపీఐ నాయకులు ధూళిపాల ధనుంజయ్, వెంకటేశ్వర్లు, రాములు, శ్రీనివాస్, సూర్యనారాయణ, మల్లయ్య, అన్నమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

హుజూర్‌నగర్, ఆగస్టు 1 : పట్టణంలో జరుగుతున్న సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణంలో నాణ్యత పాటించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి సూచించారు. గురువారం పట్టణంలో పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.

నేరేడుచర్ల ఎంపీఓగా హరిసింగ్

నేరేడుచర్ల, ఆగస్టు 1 : మండలం పంచాయతీ అధికారిగా హరిసింగ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీఓగా పని చేసిన విజయకుమారి నడిగూడెం మండలానికి బదిలీ కాగా మోతే ఎంపీఓగా ఉన్న హరిసింగ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

'గ్రామ కంఠం భూమిని కాపాడాలి'

చిలుకూరు, ఆగస్టు 1: మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో ఉన్న గ్రామ కంఠం భూమిని కాపాడాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి ధర్నా నిర్వహించారు. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు కార్యాలయంలోకి వెళ్లి ఆయనతో వాగ్వాదానికి దిగారు. గ్రామకంఠం భూమిని కొంతమంది ఆక్రమిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎస్ఐ సురభి రాంబాబుగౌడ్, ఎంపీడీఓ గిరిబాబు గ్రామానికి చేరుకొని వారితో మాట్లాడి జీపీ కార్యాలయ తాళాలు తీయించారు. కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, రెమిడాల రాజు, జయసుధ, వెంకటయ్య, కోటయ్య, అంజిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఆంజనేయులు

మోతె, ఆగస్టు 1: మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా టి.ఆంజనేయులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

రేషన్ సరుకులు సకాలంలో అందించాలి : తాసీల్దార్

నూతనకల్, ఆగస్టు 1 : రేషన్ డీలర్లు వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలని తాసీల్దార్ శ్రీనువాస్‌రావు ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడారు. స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఆర్ఐ ప్రసాద్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ యూనియన్ ఎన్నిక

హుజూర్‌నగర్, ఆగస్టు 1 : హుజూర్‌నగర్ కార్పెంటర్స్ యూనియన్ కార్యవర్గాన్ని గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోధూరి బ్రహ్మాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సూర్యనారాయణ, ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శిగా వీరాచారి, సహాయ కార్యదర్శులుగా నరసింహాచారి , శివ, శ్రావణ్, హరీశ్, ప్రచార కార్యదర్శులుగా శ్రీనివాసచారి, విజయ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నరసింహాచారి, శ్రీనివాసచారి, రంగయ్య, నాగాచారి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల అరెస్ట్

నడిగూడెం, ఆగస్టు 1: మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేసేందుకు వెళ్తున్న ఉపాధ్యాయులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం తమ గొంతు నొక్కుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో వి. రవీందర్‌రెడ్డి, కె. వీరబాబు, వి. శ్రీనివాస్, ఎస్‌కే. సిరాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

అనంతగిరి. ఆగస్టు 1: వాయిలసింగారం గ్రామ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఎన్ఆర్ఐ కొల్లు శ్రీనివాస్‌రావు సారథ్యంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- అంబేద్కర్‌కు నివాళులర్పించి సంబురాలు జరుపుకొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సూర్యాపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా వ్యాప్తంగా వేడుకలు జరుపుకొన్నారు. గురువారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పటాకులు కాల్చారు. ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ ఆధ్వర్యంలో సూర్యాపేటలో ర్యాలీ నిర్వహించారు. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపట్ల కృష్ణ ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పడిదల రవికుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు దుబ్బ రమేశ్, పట్టణ అధ్యక్షుడు కందుల పవన్, నాయకులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : కోదాడలోమంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఏపూరి రాజు, గాలి శ్రీనివాసనాయుడు, కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, ఏపూరి సత్యరాజు, రవినాయక్ పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలో వర్గీకరణ ఉద్యమకారులు దోసపాటి ఏసు, మల్సూరు రాములు, ఎల్లయ్య, వెంకన్న, నాగయ్య, పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్‌లను ఘనంగా సన్మానించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మారపంగు రామాంజనేయులు, పెళ్లి లెనిన్, మండల కన్వీనర్ బొర్రా మధుసూదన్, పల్లెల లక్ష్మణ్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై ఆందోళన వద్దు

- మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్

బొడ్రాయిబజార్, ఆగస్టు 1 : ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మాలలు ఆందోళన చెందవద్దని, ఎలాంటి నిరసన తెలుపవద్దని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతిరావు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఈ తీర్పుతో పాటు గతంలో నవంబర్ 5న ఇచ్చిన తీర్పును కూడా మాలమహానాడు గౌరవిస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసే అవకాశం ఉందని, ఈ కేసును ఫుల్ బెంచ్‌కు పంపాలని సుప్రీంకోర్టును కోరనున్నామని తెలిపారు. ఈ విషయమై నిష్ణాతులైన న్యాయవాదులతో మాట్లాడి ముందుకు పోతామని, మాలలు తొందర పడకుండా సహనం పాటించాలని కోరారు.

పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడిగా గోవర్ధన్

జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ

బొడ్రాయిబజార్, ఆగస్టు 1 : పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడిగా సూర్యాపేట పట్టణానికి చెందిన మీసాల గోవర్ధన్ ఎన్నికయ్యారు. గురువారం స్థానిక సిలోయం వర్షిప్ సెంటర్‌లో నిర్వహించిన పాస్టర్ల సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ కాసర్ల శ్రావణ్‌కుమార్, చీఫ్ అడ్వైజర్లుగా డాక్టర్ సెల్వి కొత్తపల్లి, డాక్టర్ సామేలు గుండు, సలహాదారులుగా ధరావత్ లాజర్, బి.ప్రభుదాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డం డేవిడ్‌రాజు, ఉపాధ్యక్షులుగా రెమడాల ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా కాపర్తి సైమన్, కోశాధికారిగా డాక్టర్ పూజార్ల సామేల్ కిరణ్, జాయింట్ సెక్రటరీగా కోయలపాగు సైమన్, చీఫ్ కోఆర్డినేటర్‌గా కేలోతు చంద్రశేఖర్, మీడియా కన్వీనర్‌గా జె.సామెల్సన్, సభల కన్వీనర్‌గా మిర్యాల పాకి రాజు, ఈసీ మెంబర్లుగా జి.రాంబాబు, అనోక్‌పీటర్ ఎన్నికయ్యారు.

తిరుమలగిరి ఎస్ఐగా నరేశ్


బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నరేశ్

తిరుమలగిరి, ఆగస్టు 1 : తిరుమలగిరి ఎస్ఐగా ఊకుర్తి సురేశ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థి అదృశ్యం

నాగచరణ్

పాలకవీడు,ఆగస్టు 1 : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన గుత్తికొండ నాగచరణ్ (13) అదృశ్యమైనట్లు ఎస్ఐ లక్ష్మీనరసయ్య తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ నాగచరణ్ భవానీపురంలోని దక్కన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. రెండు రోజులు స్కూల్‌కు వెళ్లనని ఇంట్లో మారం చేయడంతో తల్లి తండ్రులు మందలించారు. దాంతో గురువారం పాఠశాలకు వెళ్లేందుకు తయారై ఇంట్లోంచి బయల్దేరాడు. గ్రామానికి చెందిన వ్యక్తిని లిఫ్ట్ అడిగి అతడి బైక్‌పై బయల్దేరాడు. అయితే స్కూల్‌కు వెళ్లకుండా దర్గా వద్ద దిగాడు. స్కూల్‌కు వెళ్లక, ఇంటికి రాక పోవడంతో తల్లిదండ్రులు అతడి కోసం వెతికినా ఫలితం లేకుండా పోయింది. దాంతో బాలుడి తండ్రి వెంకన్న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. బాలుడి అచూకి తెలిసిన వారు సెల్ :9581916365 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.